# ద్రవ్యం

1. వినిమయసాధనంగా అందరూ అంగీ కరించి విలువల కొలమానంగా ఉపయోగపడేదే ద్రవ్యం అని పేర్కొంది?

**జ:క్రౌథర్**

2. కొనుగోలు శక్తికి నిలయమే ద్రవ్యం అని వర్ణించింది?

**జ:మిల్టన్ ఫ్రీడ్‌మన్**

3. సమీప ద్రవ్యానికి ఉదాహరణ?

**జ:పోస్టల్ ఆర్డర్స్, డెబిట్ కార్డులు, డిమాండ్ డ్రాఫ్ట్**

4. ద్రవ్య కొనుగోలు శక్తి ఆధారంగా ద్రవ్యవిలువ నిర్ణయిస్తే దానిని ఏమంటారు?

**జ:వాస్తవిక ద్రవ్యం**

5. ఫియట్ మనీ కి ఉదాహరణ?

**జ:చట్టబద్ధత వల్ల ద్రవ్యంగా చలామణి అవుతున్న కాగితపు కరెన్సీ**

6. అత్యంత స్వల్పకాలిక రుణాలను ఏమంటారు?

**జ:కాల్ మనీ**

7. పరిమిత చట్టబద్ధ ద్రవ్యం అంటే?

**జ:ఒక రూపాయి కంటే తక్కువ ముఖ విలువ ఉన్న నాణేలు**

8. ద్రవ్య సరఫరా కొలవడానికి కేంద్రబ్యాంక్ $m_1$, $m_2$,$m_3$ , $m_4$, కొలమానాలను ఎప్పటి నుంచి ప్రవేశపెట్టింది?

**జ:1977 ఏప్రిల్ 1**

9. ఆర్థిక వ్యవస్థలో అధిక ప్రభావం చూపించే ద్రవ్యం?

**జ:అధిక శక్తి ఉన్న ద్రవ్యం**

10. ద్రవ్యం విధుల్లో అతి ముఖ్యమైంది?

**జ:వినిమయ మాధ్యమం**

11. ఫిషర్ సమీకరణం mv=pt లో v దేన్ని తెలియజేస్తుంది?

**జ:ద్రవ్యచెలామణి వేగం**

12. ద్రవ్యవిధుల్లో ఫిషర్ ఏ విధికి ప్రాధాన్యమిచ్చాడు?

**జ:వినిమయ మాధ్యమం**

13. కేంబ్రిడ్జ్ సిద్ధాంత కర్తలు?

**జ:పిగు, మార్షల్, రాబర్ట్‌సన్**

14. కేంబ్రిడ్జ్ ఆర్థికవేత్తల అభిప్రాయంలో ద్రవ్యవిలువను నిర్ణయించేవి?

**జ:ద్రవ్య డిమాండ్, ద్రవ్య సప్లయ్**

15. విశాల ద్రవ్యమని దేనికి పేరు?

**జ:**$m_3$

16. పరివర్తనీయ కాగితపు ద్రవ్యం అంటే?

**జ:100 శాతం లోహపు నిల్వల ఆధారంగా జారీ చేసిన కరెన్సీ నోట్లు**

17. ఐచ్ఛిక ద్రవ్యానికి ఉదాహరణ?

**జ:బాండ్లు, షేర్లు , డిబెంచర్లు, బిల్ ఆఫ్ ఎక్స్ఛేంజెస్, ప్రామిసరీ నోట్లు**

18. ద్రవ్యత్వాభిరుచి సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు?

**జ:కీన్స్**

19. గవ్వలను వస్తురూప ద్రవ్యంగా తొలిసారి ఏ దేశంలో ఉపయోగించారు?

**జ:స్విట్జర్లాండ్**

20. దీర్ఘకాలంపాటు విలువను కోల్పోకుండా ఉండే ద్రవ్యానికి ఉదాహరణ?

**జ:బంగారం, వెండి నాణేలు**

21. కీన్స్ తన ద్రవ్య డిమాండ్ సిద్ధాంతంలో దేనిని ప్రాముఖ్యమిచ్చారు?

**జ:ద్రవ్యనిల్వల భావన**

22. ధరలస్థాయికి, ద్రవ్య విలువకు మధ్యసంబంధం?

**జ:విలోమ సంబంధం**

23. వడ్డీరేటు, లావాదేవీల ద్రవ్య డిమాండ్‌కు విలోమ సంబంధం ఉందని చెప్పింది?

**జ:బౌమాల్**

24. ద్రవ్య నిల్వలు అనే భావనకు అధిక ప్రాధాన్యతమిచ్చినవారు?

**జ:కీన్స్**

25. 'ది పర్చేజింగ్ పవర్ ఆఫ్ మనీ' గ్రంథకర్త?

**జ:ఫిషర్**

26. పోర్ట్‌ఫోలియో నిల్వల ద్రవ్య డిమాండ్ సిద్ధాంతాన్ని వివరించిన వారు?

**జ:బౌమల్, టాబిన్‌లు**

27. మిల్టన్ ఫ్రీడ్‌మన్ రాసిన గ్రంథం?

**జ:ది క్వాంటిటీ థియరీ ఆఫ్ మనీ: ఏ రీస్టేట్ మెంట్**

28. కేంబ్రిడ్జ్ సిద్ధాంత కర్తల అభిప్రాయంలో ద్రవ్య డిమాండ్, ద్రవ్య విలువకు మధ్య ఉన్న సంబంధం?

**జ:ప్రత్యక్ష సంబంధం**

29. పేపర్ కరెన్సీని తొలిసారి ముద్రించిన దేశం? **జ: చైనా**

30. $m_1$, $m_2$,$m_3$ , $m_4$లో ద్రవ్యత్వం దేనికి అధికం?

**జ:**$m_1$

31. టోకెన్ ద్రవ్యం అంటే?

**జ:ముఖవిలువ కంటే వాస్తవిక విలువ తక్కువగా ఉండటం**

32. కేంద్ర ఆర్థిక శాఖ ఆధీనంలోని టంకశాలలున్న ప్రాంతాలు?

**జ:హైదరాబాద్, ముంబై, కోల్‌కత్తా, నోయిడా**

33. అధిక శక్తి ఉన్న ద్రవ్యం?

**జ:కరెన్సీ + బ్యాంకుల వద్ద నగదు నిల్వలు + ఆర్‌బీఐ వద్దనున్న అదనపు రిజర్వ్**

34. మంచిద్రవ్యానికి ఉండే లక్షణాలు?

**జ:విభాజ్యత, సర్వజన అంగీకారం, వ్యాకోచత్వం, సజాతీయత**

35. వస్తుమార్పిడి పద్ధతిలోని లోపాలు?

**జ:సంపద నిల్వ కష్టం, ఇద్దరి కోర్కెలు ఒకేసారి ఒకే రకంగా ఉండకపోవడం, వస్తు విభజన కష్టంగా ఉండటం, వస్తు విలువను నిర్ణయించడం కష్టం**

36. దేశంలో అదనంగా నూతన కరెన్సీ, నాణేలు మద్రించాలని నిర్ణయించేది?

**జ:కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ**

37. తక్కువ వడ్డీరేటు, సులభంగా రుణాలు లభిస్తున్న ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యాన్ని ఏమంటారు?

**జ:చీప్ మనీ**

38. ద్రవ్య చెలామణి వేగాన్ని నిర్ణయించే అంశాల్లో ప్రధానమైంది?

**జ:ఆదాయస్థాయి, ఆదాయాల మధ్య వ్యవధి**

39. ద్రవ్య చెలామణి వేగం ఎప్పుడు తక్కువగా ఉంటుంది?

**జ:ఆదాయస్థాయి తక్కువగా ఉన్నపుడు**

40. పరపతి ద్రవ్యానికి ఉదాహరణ?

**జ:క్రెడిట్ కార్డులు, బ్యాంక్ చెక్‌లు**

41. ద్రవ్య విధులను నిర్వహించేదే ద్రవ్యం అని పేర్కొన్నది?

**జ:వాకర్**

42. ద్రవ్యత్వాభిరుచి అంటే?

**జ:ప్రజలు ద్రవ్యాన్ని నగదు రూపంలో ఉంచుకోవడం**

43. నూతన కరెన్సీ ముద్రించటానికి ప్రధాన ప్రాతిపదిక?

**జ:వస్తు, సేవల ఉత్పత్తిలో పెరుగుదల**

44. ఆధునిక కాలంలో ద్రవ్యాన్ని ఏ రూపంలో? **జ: ప్లాస్టిక్ కరెన్సీ**

45. 2009-10 సం॥లో $m_1$లో పెరుగుదల?

**జ:18.6 శాతం**

46. 2009-10 లో కార్పొరేటు సంస్థ జారీ చేసిన కమర్షియల్ పేపరు విలువ?

**జ:₹ 75,506 కోట్లు**

47. విదేశీ సంస్థాగత పెట్టుబడుల ద్వారా దేశంలోకి ప్రవేశించే పెట్టుబడులను ఏమంటారు?

**జ:హాట్ మనీ**

48. అపరివర్తనీయ కాగితపు ద్రవ్యానికి ఉదాహరణ?

**జ:మనదేశంలో ప్రస్తుతం చెలామణిలో ఉన్న కరెన్సీ నోట్లు**

49. సాధికార ద్రవ్యం అంటే?

**జ:ఎలాంటి లోహపు నిల్వలు లేకుండా ప్రభుత్వం తన అధికారంతో కరెన్సీ నోట్లను ముద్రించి చెలామణిలో ఉంచడం.**

50. కేంబ్రిడ్జి ఆర్థిక వేత్తలు ద్రవ్య విధుల్లో దేనికి ప్రాధాన్యమిచ్చారు. **జ: మూల్య నిధి**

51. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ధరలు స్థిరంగా ఉన్న ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యాన్ని ఏమంటారు?

**జ:న్యూట్రల్ మనీ**

52. ద్రవ్యరాశికి, ద్రవ్యవిలువకు విలోమ సంబంధం ఉంటుందని మొదట వివరించిన వారు?

**జ:ఇర్వింగ్ ఫిషర్**

53. కేంబ్రిడ్జి ఆర్థిక వేత్తలు దేనికి ప్రాధాన్యమిచ్చారు?

**జ:ద్రవ్య డిమాండ్**

54. 2009-10లో $m_3$ పెరుగుదల?

**జ:16.8 శాతం**

55. ప్రాథమిక ద్రవ్యమని దేనికి పేరు?

**జ:**$m_0$

56. నాణేల ముఖ విలువ, వాస్తవిక విలువ సమానంగా ఉండటాన్ని ఏమంటారు?

**జ:ఫుల్ బాడీడ్ మనీ**

57. అధిక వడ్డీరేటు కలిగి ఉండి సులభంగా రుణాలు లభించని ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్యాన్ని ఏమంటారు?

**జ:డియర్ మనీ**

58. సంకుచిత ద్రవ్యమని దేనికి పేరు?

**జ:**$m_1$

59. ఆర్థిక పరిస్థితుల కనుగుణంగా విలువ పొందుతున్న ద్రవ్యాన్ని ఏమంటారు?

**జ:సాఫ్ట్ మనీ**

60. పెట్టుబడి కంటే పొదుపులో తక్కువగా ఉండటం దేనిని సూచిస్తుంది?

**జ:సంస్థలకు పెట్టుబడి కొరత ఏర్పడి, ఉత్పత్తి తగ్గి తద్వారా ఉపాధి అవకాశాలు తగ్గడం ద్వారా ఆర్థిక ప్రగతి కుంటు పడుతుంది.**

61. $m_o$, $m_1$, $m_2$, $m_3$ , $m_4$, అనే నూతన కొలమాన పద్ధతులను సిఫార్స్ చేసిన కమిటీ?

**జ:వై.వి. రెడ్డి**

62. ద్రవ్య సరఫరా వేగం అంటే?

**జ:ఒక నిర్దిష్ట కాలంలో ఒక యూనిట్ ద్రవ్యం ఎన్నిసార్లు వస్తు, సేవలు కొనడానికి చేతులు మారుతుందో తెలిపే అంశం**

63. ద్రవ్య ప్రవాహంలో మార్పుల వల్ల ధరల స్థాయిలో మార్పులుంటాయని చెప్పిన సిద్ధాంతం?

**జ:ఫిషర్ ద్రవ్య డిమాండ్ సిద్ధాంతం**

64. భారత్‌లో కరెన్సీ ముద్రణకు వాడే పేపరు ఎక్కడి నుంచి తయారవుతోంది?

**జ:హోషంగాబాద్, సెక్యూరిటీ పేపర్ మిల్**

**2008లో గ్రూప్-2లో అడిగిన ప్రశ్న**

1. గోల్డ్ స్టాండర్డ్ సర్దుబాటును వివరించేది?

**జ:ధర, నాణెం, ప్రవాహపద్ధతి**

SAKSHI